"నో మిస్టర్ ... ఏ శక్తికీ కాదు
నాలుగు గంటలకే వెళ్తామంటే ఎలా మిస్టర్."

ఆ సమాధానంతో చలపతికి సహనం చచ్చిపోయింది. అసహనంతో ఆకాశమంత పెరిగాడు. అతిశయంతో అధికార యుతంగా ఆఫీసర్ చిన్నగా నవ్వి తిరిగి అన్నాడు.

"క్రమశిక్షణా రహితంగా ప్రవర్తించడం నా కిష్టంలేదు మిస్టర్ చలపతి, అందులో ఈ రోజు ఆ 'డి వన్' కూడా రాలేదు—"

"అవుననుకోండి కాని మా పరిస్థితులు—" అంటూ నసిగాడు చలపతి.

"నీ పరిస్థితులు నువ్వు చూసుకుంటే ఏం లాభం? వాట్ ఎబౌట్ మి? ఆ డైరక్టర్‌కు వెళ్ళవలసిన స్టేట్‌మెంట్స్ ఇంతవరకు పంపలేదు. ఎన్నింటా పెండింగ్‌లో ఉంది.. ఎవరికి వారు వెళ్తామంటే ఎలా మిస్టర్?" ఆఫీసర్‌గారి కంఠంలో కాఠిన్యం ప్రతిధ్వనించింది.

"నా సీట్లో ఏ పని పెండింగ్‌లో లేదండి —" అన్నాడు ధైర్యంచేసి.. ఆఫీసర్ ముఖం చిట్లించాడు. ఆయన మొహంమీద రంగులు మారాయి.

"ఏమిటి నువ్వనేది!" అంటూ ఒకసారి కళ్ళజోడు సవరించుకుని "సభ్యత తెలిసి మసులుకో మిస్టర్ చలపతి. నాకు నువ్వు డిక్టేట్ చెయ్యడానికి రాలేదు.... గుర్తుంచుకో...."

"అదికాదు సార్" అన్నాడు చలపతి ఆయన మాటలకు అడ్డువస్తూ.

"ముందు నీ సీట్లోకిపోయి పని చూసుకో మిస్టర్ చలపతి.... ఆ.. ఆ డి వన్ సీట్, పెండింగ్ కరెంట్స్ కు టిక్కెట్లు తయారు చెయ్యి..."




# పాలు పొంగును

మారెళ్ళ పంసుముంతరావు

"సార్"

"నో వెళ్ళండి...."

"......."

"నో..నో.. నేను వెళ్ళమని చెప్పాను" అన్నాడు ఆఫీసర్ వినుగ్గా.

స్ప్రింగ్ డోర్సు తోసుకొని బయటపడ్డాడు చలపతి. అప్పటివరకు ఆఫీసర్ గదిలో జరుగుతున్న సంఘటనను అంజనంవేసి చూస్తున్న గుమాస్తా రాయుళ్ళందరు చలపతి రాకతో బుద్ధిమంతుల్లా వాళ్ళ పనుల్లోనిమగ్నులై పోయారు.

నిశబ్దంగా తన సీట్లో కూర్చున్నాడు చలపతి.

"ఏం గురూ.... ఏమంటున్నాడు మన వాడు.." అన్నాడు వ్యంగ్యంగా శర్మ. ఆఫీసంతా గుసగుసలు.. వెక్కిరింపులు....

సంఘం చాలా విచిత్రమైనది. బాధితులను మరింత బాధిస్తుంది. "చలపతీ.... నీ పరపతి గతి తప్పే" అంటూ అందుకున్నాడు సి. సి. శర్మ

చలపతికి ఏడ్పాతో, లేక ధైర్యంతో ఆ పరిస్థితులను ఎదుర్కొవాలో పాలుపోలేదు. మానవుడితో ద్వేషం, మాత్సర్యం, కసిత్వం, దాగి ఉన్నాయని మాత్రం తెలుసుకున్నాడు.

ఆఫీసులో పనిచేసే వాళ్ళందరిలోను బాగా వర్క్ చేసేది తానొక్కడే అని అందరికి తెలుసు. కాని తాను లౌక్యుడుగాదు. ఈ అసమర్థతను పురస్కరించుకుని ఆఫీసులో ప్రతి ఒక్కరు చిన్న చిన్న నేరాలను కూడా తనమీదకు సులభంగా నెట్టేస్తారు.

"మా బాబు వట్టి అమాయకుడు. వాడ్ని కాపాడ గలవాడు ఆ భగవంతుడొక్కడే...." అంటూ రాధమ్మ గారు అనుకోవడం కద్దు. తల్లి మాటలు గుర్తుకు రాగానే అతని నేత్రాలు అశ్రుపూరితాలయినాయి. తోటి మనిషిని సానుభూతితో అర్థం చేసుకోలేని వాడు మానవుడు ? నవ నాగరికతకు ప్రతిబింబుడు.

చలపతిలో రక్తం ఉరకలు వేస్తున్నది. అతనిలో ఆలోచనా తరంగాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. ఒడ్డు కోసం ఉరకలు వేస్తున్నాయి. అతని అసమర్థతను ప్రతి చిన్న సంఘటన వెక్కిరిస్తున్నది. సాయంత్రం రైలుకు వెళ్తేగాని తనకు రేపు రాజమండ్రిలో కావలసిన పనికాదు. రేపు రాజమండ్రి వెళ్ళకపోతే అక్కయ్యకు పెళ్ళి కావడం కష్టం.... తాను వెళ్ళాలి.... వెళ్ళాలి.... పిడికిడి బిగించాడు చలపతి.

ఎప్పుడూ ఈ ఉద్యోగంలో సుఖం, శాంతి లేదు. మానసికంగా, శరీరకంగా బాధ పడుతూనే ఉన్నాడు. గట్టిగా స్వాతంత్ర్యంగా ఊపిరి పీల్చుకుందామంటే తావు లేదు. ఈలాంటి ఉద్యోగం ఎందుకు, ఎవరికోసం ?

ముందు అక్కయ్యకు పెళ్ళి కావాలి. రాజమండ్రి వెళ్ళి వాళ్ళతో మాట్లాడి రావాలి. క్రిందటివారం పర్మిషన్ దొరకలేదు. చివరికి సెలవుకూడా దొరకలేదు. ఈ వారం అంతే అయింది. వచ్చే వారంలో మాత్రం సెలవు దొరుకుతుందని నమ్మకం ఏమిటి? అతనిలో ఉడుకు రక్తం నురగలు గ్రక్కింది.

శరీరమంతా చెమట పట్టింది. ఆలోచనా శూన్యుడై పోయాడు. సమయా సమయాలను యోచించే శక్తిని కోల్పోయాడు.

మనస్సు మొద్దుబారి పోయింది. ఆత్మ వంచన చేసుకోలేకపోయాడు. గుండె వడివడిగా కొట్టుకుంటున్నది.....

సావుతావు కాగితంపై నాలుగు లైన్లు బరికాడు.

త్వర త్వరగా సూపరింటెండెంట్ సీట్ దగ్గరకు వచ్చాడు. ఆయన అక్కడలేడు. వణికే చేత్తుతో ఆ కాగితాన్ని పట్టుకొని అదిరే పెదిమలతో చదవసాగాడు. మళ్ళీ చదివాడు.... రెండు.... మూడు....

సూపరింటెండెంట్ రాలేదు. గడియారం తన పని తాను చేసుకుంటూ పోతున్నది. చివరికి చలపతి ఆ కాగితాల్ని బల్ల మీద పేపర్ వైట్ క్రింద పెట్టాడు. జేబు రుమాలుతో మొహాన్ని తుడుచుకున్నాడు. అతని హృదయం ఇప్పుడు తేలికైపోయింది. గబగబ ఎవరిని గమనించకుండా ఆఫీస్ నుండి బయటపడ్డాడు. బయటకు వచ్చాడే గాని లోపల అంతా భయం. ఇంటికి వెళ్ళలేక పోయాడు.

*　　*　　*

చలపతి తల తిరిగి పోతున్నది. అప్పటివరకు ఇంటికి వెళ్ళాలని ఎంత ఆతృత పడుతున్నాడో ఇప్పుడు అంత ఆలస్యం చేస్తున్నాడు. ఏదో తెలియని బాధ, భయం గుండెల్లో సుడులు తిరుగుతూంది. ఒక సావుతావు కాగితంతో ఆఫీస్‌కు తనకు బంధాలు త్రెంపుకున్నాడు. బానిస బ్రతుకుకు స్వస్తి పలికాడు. బాధా హృదయుడు చలపతి.

చిన్నతనంలో తండ్రిని పోగొట్టుకున్నాడు. అతని జీవితపు వీణ ఆది లోనే అపశ్రుతి పలికింది.

"దౌర్భాగ్యుడు" అంటూ దూషించాడు అన్న—

"నా బాబూ" అంటూ హృదయానికి హత్తుకొని సాకింది అమ్మ. తాను పెరిగాడు.

అన్నయ్యకు పెళ్లి అయింది. వాడి దోవ వాడు చూసుకున్నాడు.

అక్కయ్య పెద్దదయింది.

ఉన్నకొద్దిపాటి ఆస్తిలో భాగాలు ఏర్పరిచింది వదిన.

తాను, అక్కయ్య, అమ్మ మిగిలిపోయారు..

అక్కయ్యకు పెళ్ళికావాలి. అన్నయ్య పట్టించుకోడు. అందుకు అమ్మ తనని రాజమండ్రి వెళ్ళి రమ్మంది.

మోహానికి పట్టిన చెమటను తుడుచుకున్నాడు చలపతి. చదువుకునే రోజులలో ఎన్ని కలలు కన్నాడు ? ఆ తరువాత ఈ ప్రపంచంలో ఒక స్థానం సంపాదించుకోడానికి ఎంత కష్టపడ్డాడు. ఆశయాలు, ఆశలు, అనుభవంలో అందనివై పోయాయి.

మామయ్యకు ముందరనుండి తానంటే అభిమానం కాని అత్తయ్యకు, రాణిని ఒక పెద్దింటి అబ్బాయికి ఇవ్వాలని ఉబలాటం. రాణికి తానంటే ప్రేమ. చిన్నప్పటి నుండి కలిసి మెలిసి తిరిగారు.

తనకు ఉద్యోగం దొరకనంతవరకు అందరు ఈసడించారు. ఉద్యోగం దొరకగానే అందరు గౌరవించారు.

కాని ఇప్పుడు.. చలపతి గుండెలు వడి, వడిగా కొట్టుకుంటున్నాయి భవిష్యత్ గురించి ఊహించలేక పోతున్నాడు. అతడు ఊహించిన ఊహా చిత్రం భగ్నమై పోయింది. కటువైన సంఘటనల మధ్య అతని జీవితం నలిగిపోతున్నది.

"తాను నిరుద్యోగి.... ఇక ప్రతినెల తొంభై ఆరు రూపాయలు రావు.... రేపు ఎంత భయంకరమైనది...." భయంతో వణికి పోతున్నాడు చలపతి.

ఆకస్మికంగా భుజంపై ఏర్పడిన కర స్పర్శకు ఉలిక్కిపడ్డాడు చలపతి. మాధవయ్య గార్ని చూసి మౌనంగా ఊరుకున్నాడు.

"అదేమిట్రో అప్పుడే ఆఫీస్‌నుండి బయట పడ్డావు—"

". . . . . ." ఏం చెప్పాలో పాలుపోలేదు చలపతికి.

"అదిసరే.... ఈ రోజు రాజమండ్రి పోతా నన్నావు...."

అంటూ తన మామూలు ధోరణిలో మాట్లాడ సాగారు.

"లేకపోతే ఆ సంబంధం వదులుకున్నారా ?.... నా మాటవిని ఆ విజయవాడ సంబంధం సెటిల్ చేసుకోండి....మీ అక్కయ్య బాగా సుఖ పడుతుంది." అంటూ ఉచిత సలహా ఇచ్చారు.

చలపతి మౌనంగా వింటున్నాడు.

"ఏరా ఒంట్లో బాగుండలేదా ?.." కళ్ళజోడు సవరించుకున్నారు

"ఈ మధ్యన మా ఇంటికి రావడం మానేశావే.. ఆఫీసుపని రద్దిగా ఉందా ?.... మీ అత్తయ్య నీకోసం. రెండు మూడు రోజులనుంచి పలవరిస్తోంది. ఊ.... ఏమిటి మూగనోము పట్టావు...." తాను నిరుద్యోగి అని తెలిస్తే మామయ్య ఇంత ఆదరిస్తాడా ? చూసి చూడనట్లు తొలగిపోయేవాడు....

"ఏమిటి అలా ఉన్నావు.... కాఫీ తాగుదాం రా" అంటూ బలవంతం చేశాడు.

"ఇప్పుడు వద్దులే మామయ్యా" అన్నాడు చలపతి అనాలోచితంగా కాని వెళ్ళక తప్పలేదు.

*　　*　　*

ఆరోజు రాత్రి నిద్రపట్టలేదు చలపతికి. అనేక రకాల ఆలోచనలు అతని మస్తిష్కంలో కదలుతున్నాయి.

తానింతవరకు ఒక నయాపైసా కూడా ఆదా చెయ్యలేదు. అప్పటివరకు చాలీ చాలని జీతపు రాళ్ళతో జీవితం గడిచి పోయింది. ఉన్న కొద్దిపాటి ఆస్తి అక్కయ్య పెళ్లికోసం వదిల పరిచాడు.

తనకు త్వరలో ఇంకో ఉద్యోగం దొరకక పోతే.... ఇంటి ఖర్చులకు డబ్బు.... ఎక్కడనుండి తేవాలి ? ఆలోచనలు తెగడంలేదు. లేచి కూర్చున్నాడు చలపతి.

అప్పటివరకు కొడుకు ప్రవర్తనను గమనిస్తున్న రాధమ్మగారు కూడా లేచి కూర్చుంది.

"ఏం బాబూ.. నిద్రపట్టడం లేదా ?.... అన్నం కూడా సమంగా తినలేదు.... ఎందుకంత మథన పడుతున్నావు బాబూ—"

"ఏం లేదమ్మా" అన్నాడు నిర్లిప్తంగా చలపతి.

"పిచ్చాడా అక్కయ్య కోసం దిగులు పడుతున్నావా ? ఈ వారం కాకపోతే ఇంకో వారం పోదు గాని...."

"అది కాదమ్మా" అన్నాడు ఉదాసీనంగా

"ఏదో భగవంతుడు మనకో దోవ చూపించాడు. నీకో ఉద్యోగం వేయించాడు. దానికి పెళ్ళి చేయక పోతాడా?.... నాకు తెలుసు బాబూ.... భగవంతుడు దయా మయుడు....తప్పక రాజమండ్రి సంబంధం సెటిల్ అవుతుంది...." ఆమె కళ్ళు చెమర్చాయి.

"అమ్మా పడుకో అమ్మా.... నాకు నిద్ర వస్తోంది" అంటూ గట్టిగా కళ్ళు మూసుకొని పడుకున్నాడు చలపతి.

తానింతవరకు అమ్మకు నిజం చెప్పలేదు. చెప్పితే ఎంత బాధపడుతుందో.... తనకోసం ఎంతో కష్టపడింది. పడరాని బాధలను భరించింది.

తాను త్వరలో మంచి ఉద్యోగం సంపాదించాలి.. అమ్మను సుఖపెట్టాలి.. మంచి ఉద్యోగం రావాలి.. తన కష్టాలు గట్టెక్కాలి.. వ్యక్తిత్వం బయట పడాలి.... అనేక ఆలోచనలతో అలిసిపోయి నిద్ర పోయాడు చలపతి.

*　　*　　*

"బాబూ ఈ రోజు ఆఫీస్‌కు సెలవా ?"

"ఆదివారం కదమ్మా.. సారి.. ఈ ఆదివారం సెలవమ్మా"

"ఏం.... ఆఫీసర్ క్యాంప్‌కు వెళ్ళారా ?"

"అవును" అన్నాడు చలపతి. సంభాషణ పెంచడం ఇష్టం లేదు.. లైబ్రరికి వెళ్ళి పేపర్లన్నీ తిరగవేశాడు. వాంటెడ్ కాలమ్స్ అన్నీ ఒపిగ్గా చూశాడు.

ఏదైన వస్తువును పోగొట్టుకోవడం సులభం. కాని దానిని తిరిగి పొందడం కష్టం.

కనబడిన ఇద్దరు, ముగ్గురు, స్నేహితుల్ని తప్పించుకుని తిరిగాడు. వాళ్ళకంట పడితే కష్టం. కాని ఒక మిత్రుడు పట్టుకున్నాడు.

33 వ పేజీ చూడండి

"ఏం చలపతీ.... ఉద్యోగం వచ్చాకా ఈ మిత్ర భాగ్యులపై అంత చిన్న చూపా ?" అన్నాడు హాస్యోక్తిగా శంకరం.

"లేదురా సమంగా చూడలేదు. మనసెక్కడ లేదురా" అన్నాడు చలపతి.

"ఏరోయ్ రోడ్డుమీద మనుష్యులు కనబడడం లేదు. అవున్లేరా.. ఈ తిక్క శంకరం ఎక్కడ కనబడతాడు...పద, పద, హోటల్ వాడు మనకోసం ఎదురుచూస్తున్నాడు.." అంటూ లౌక్యంగా తనపని నెరవేర్చుకోబోయాడు. కాని చలపతి ఉదాసీనంగా అన్నాడు.

"సారీ మిస్టర్ శంకరం.. ఇప్పుడు డబ్బుల్లేవురా"

"ఏం అంత విచారంగా ఉన్నావు—"

"నాకో ఉద్యోగం చూసి పెట్టాలి"

"వాట్— నాతో పరిహాసా లాడుతున్నావా ?

"లేదురా.... ఆ ఉద్యోగానికి రిజైన్ ఇచ్చేశాను"

"గుడ్ గాడ్ ఎందుకు ?"

"ఆఫీసర్‌కు— నాకు సరిపడడం లేదు—"

"ఆ విషయం లోనా ? భాగాలు సమంగా కుదరటం లేదా ?"

"లేదురా, నన్ను చాలా హీనంగా చూస్తున్నాడు. బానిస క్రింద జమ కట్టేశాడు. ఈ మధ్యన సెలవు కూడా మంజూరు చెయ్యడం లేదు—"

"ఓరేయ్ చలపతి నువ్వు ఇంకా బి. సి.లో ఉన్నావు—"

"నా వ్యక్తిత్వం ఆయన చేతల క్రింద దెబ్బ తింటోంది. ఆత్మాభిమానం ఆ ఉద్యోగం వదులుకో మని ఆరట పడింది.. ఆ ఉద్యోగం చేసేకన్నా—"

"ఏ ఉద్యోగమైనా అంతే భాయి.... అనుభవంలో నిరుద్యోగంలో ఉన్న బాధలు తెలిసి కూడా తిరిగి నిరుద్యోగిగా ఎలా మారావు భాయ్.... వ్యక్తిత్వం.... ఆత్మాభిమానం వాగైరా పదాలు ఈ జీవితంలోకి ప్రవేశించాక మర్చిపోవాలి. నువ్వు ఇంకా మారాలి.. నేను వస్తా" అంటూ వెళ్ళిపోయాడు శంకరం.

* * *

ఎండ మండి పోతున్నది—

"ఏరా ఎక్కడికి వెళ్ళావు ? నీకోసం రామనాథం గారు వచ్చి వెళ్ళారు—"

"ఏ.. రామనాథంగారు—" అన్యమనస్కుడిలా—

"మీ సూపరిండెంట్‌గారు—" అంది రాధమ్మ గారు.

"ఆఁ.. నాకోసం వచ్చారా ?.... ఏం చెప్పారు.." కంఠంలో ఆతురత.

"ఏం చెప్పలేదు వరండాలో కాసేపు నిల్చొని వెళ్ళిపోయారు"

అవును ఏమని చెప్తారు ? మీ అబ్బాయికి ఉద్యోగం పోయిందని చెప్తాడా ? అంటూ మనస్సులో తర్కించుకున్నాడు చలపతి.

తిరిగి బయటకు వెళ్ళిపోయాడు.

"అన్నంతిని వెళ్ళుబాబూ" అంది రాధమ్మగారు.

కాళ్ళకు సంకెళ్ళు పడ్డాయి. అన్నం తినక తప్పలేదు. తరువాత స్నేహితుడింటికి వెళ్ళుతున్నా నని అసత్యం చెప్పి బయటపడ్డాడు.. రామనాథం గారింటికి వెళ్ళాడు. ఆయన వూళ్ళో లేడని తెలిసింది. రాత్రికి గాని రాడుట. చలపతికి పిచ్చెక్కినట్లయింది.

కాళ్ళకు బలపాలు కట్టేట్లు అన్ని వుగాకు కంపెనీలు తిరిగాడు.. కాని ఫలితం శూన్యం దారిలో

# పాలపొంగు

23 వ పేజీ తరువాయి

మాధవయ్యగారు కనబడి బలవంతంగా చలపతిని ఇంటికి తీసుకొని వెళ్ళారు. గెడ్డం బాగా మాసి పోయింది.

"ఏరా గెడ్డం పెంచుతున్నావ్" అంటూ అడిగింది మంగమ్మగారు. నూటిపోటి, మాటలు అనడంలో ఆవిడకు ఆవిడే సాటి.

"రాణి ఎక్కడికి వెళ్ళిందే—" అన్నారు మాధవయ్యగారు కుర్చీలో కూర్చుంటూ

"దాని స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్ళింది"

రాణి లేనందుకు మనస్సులో భగవంతుడికి నమస్కరించాడు చలపతి.

"నేను ఏదో అనుకున్నాను... విన్న.. నీకు మీ ఆఫీసర్‌కు ఏదో మాట మీద మాట వచ్చిందటగా" అన్నారు మాధవయ్యగారు నింపాదిగా.

"లేదు మామయ్యా.... అయినా ఎవరు చెప్పారు ?"

"అంతా ఆ శర్మ చెప్పాడులే.. చూడు చలపతి.. ఆయన ఏదో అన్నాడనుకో మనం సరిపెట్టుకొని పోవాలిగాని.... మాటకు మాట అప్పజెపితే కష్టం కదూ.... వాళ్ళు పెద్దవాళ్ళు"

"అదికాదురా.. ఆయన చెయ్యవద్దన్న పని చెయ్యడం దేనికి ? చివాట్లు తినడం దేనికి" అంటూ ఇద్దరు మెత్తమెత్తగా చివాట్లు పెడుతూ చలపతికి బుద్ధి చెప్పారు.

ఏదైన చెడుసంగతి ఎంత త్వరగా విస్తారమవుతుందో చలపతికి అర్థమయింది.

ఆ దంపతుల నీతి బోధలు విని, బయటపడ్డాడు చలపతి. ఇప్పుడు అతనిలో పశ్చాత్తాపము రగులుకుంటోంది.... తాను చేసిన తప్పుపనికి విచారిస్తున్నాడు. తిరిగి మళ్ళీ రామనాథం గారింటికి బయలుదేరాడు.

* * *

లైట్ గుప్పున వెలిగింది....

"నువ్వా చలపతీ"

చలపతి మౌనంగా తలవంచుకొని నిల్చున్నాడు.

"ఏం అంత ఉదాసీనంగా చీకట్లో నిల్చున్నావ్"

"మీరు ఉన్నారో లేరో కనుక్కుందా మనుకుంటున్నాను. అంతలో మీరు వచ్చారు. లైట్ వేశారు."

"ఆ కుర్చీలో కూర్చో చలపతి" అన్నారు ప్రేమగా.

చలపతి కళ్ళల్లో నీరు తిరుగుతున్నాయి.

"చూడు చలపతీ నువ్వా చాలా అమాయకుడివి. మంచి చెడ్డా తెలియని వయస్సు నీది. ఈ వయస్సులో కొంత వోపిక అవసరంబాబూ"

"......"



ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

THE INDIAN OVERSEAS BANK LIMITED, MADRAS

IOB

సుస్థాపితమై, అభ్యున్నతపథంలో నడుస్తున్న బ్యాంకులు మాత్రమే ఇవ్వగల సర్వీసును అందుకు సర్వవిధాలా యోగ్యమైవున్న ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ తన ఖాతాదారులకు ఇవ్వగలుగుతున్నది. కరెంట్, సేవింగ్స్ ఎకౌంట్స్ — రికరింగ్ డిపాజిట్‌లు — కాల్, షార్ట్ అండ్ ఫిక్సెడ్ డిపాజిట్‌లు — స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ — ట్రావెలర్స్ చెక్‌లు — గిఫ్ట్ చెక్‌లు సేఫ్ డిపాజిట్ లాకర్స్ — పర్సనల్ లోన్స్ — విదేశ వ్యాపారం గురించి నిపుణుల సలహాలు — మార్కెట్ సమాచారం — ఈ అన్నిరకాల సర్వీసును ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ ఇవ్వగలదు.

*మీ సమీపంలోనున్న ఐ.ఓ.బి. బ్రాంచికి ఒకసారి మీరెందుకు వెళ్ళరాదు?*

## ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు, మద్రాసు

M. Ct. ముత్తయ్య, చెయిర్మన్ S. R. V. అరసు, జనరల్ మేనేజర్

మద్రాసు నగరంలో బ్రాంచీలు :

అడయార్
77, సెకండ్ మెయిన్ రోడ్, గాంధి నగర్
అమింజికరై
122, పూనమల్లి హైరోడ్
ఎస్ప్లనేడ్
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్
మౌంట్ రోడ్
167, మౌంట్ రోడ్.
త్రిసెంట్ ఇన్సూరెన్స్ కంపెనీ బిల్డింగ్
మైలాపూర్
2/93 రాయపేట హైరోడ్
పురశవాకమ్
38, పురశవాకమ్ హైరోడ్

షావుకార్‌పేట
213, నేతాజి సుభాస్‌చంద్ర
బోస్ రోడ్, చైనా బజార్
తాంబరం (వెస్ట్)
4-ఇ, ముత్తులింగ రెడ్డి స్ట్రీట్
త్యాగరాయనగర్
89, పాండీ బజార్
ట్రిప్లికేన్
678, పైక్రాఫ్ట్స్ రోడ్

ఇండియాలోని అన్ని ముఖ్య ప్రాంతాలలోను, ఆగ్నేయ ఆసియాలోను కూడా బ్రాంచీలు కలవు.

IOB-15 SA

# పాలపొంగు

"మనం ఒకప్పుడు చేసిన ఒక అనాలోచిత సంఘటన, అనేక అనర్థాలకు దారి తీస్తుంది—"

"ఉదయం మా ఇంటికి వచ్చారట...." అంటూ నసిగాడు చలపతి.

"అవును వచ్చాను... కాని నువ్వులేవు.... మీ అమ్మగారికి అనవసరంగా బాధ కల్గించడం ఇష్టంలేక ఏమి చెప్పలేదు".

"నేను చాలా అవివేకపు పని చేశానండి.... ఇప్పుడు బాధ పడుతున్నాను. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొని ఏం లాభం ?"

"అది నీ తప్పుకాదు చలపతీ! ఈ వయస్సే అలాంటిది"

"అనేక బాధలు పడి బరితెగించిన నా మనస్సు మొండిదై, ఈ మూర్ఖానికి తావిచ్చింది— సార్" అన్నాడు గాద్గదికంగా.

"నాకు తెలును చలపతీ నీ బాధలు.. నీకన్నా ఎక్కువ బాధలు భరించాను. కనుకనే నిన్ను సానుభూతితో అర్థం చేసుకోగలుగుతున్నాను.. చూడు బాబూ అధికారంలో ఉండేవాళ్ళకు సాధారణంగా అందర్నీ ఆదరంతో అర్థంచేసుకునే శక్తి ఉండదు—"

"నీ బాధ నాకు తెలుసు. కాని మనం మానవులం.. మర్చిపోకు చలపతీ—"

"నేను చాలా పొరపాటు చేశాను. ఇంకో ఉద్యోగం సంపాదించుకోవచ్చు స్వాతంత్ర్యంగా జీవించవచ్చు అనుకున్నాను. కాని అన్ని విధాల చెడిపోయాను."

"మనిషికి ఎన్ని అనుభవాలైనా, తాను నేర్చుకోవలసిన నీతిని నేర్చుకోడు బాబూ.... నువ్వు అదృష్టవంతుడివి. నీ రాజీనామా కాగితం నా దగ్గరే ఉంది—"

చలపతి మొహం ప్రఫుల్ల వదనమైంది.

"అవును ఆ రోజు నేను ఆఫీసర్ గదిలోంచి బయటకు వచ్చేసరికి టేబుల్‌మీద పేపర్ వైట్ క్రింద నీ రాజీనామా కాగితం ఫాన్ గాలికి రెపరెపలాడుతూ కనబడింది. నువ్వు చేసిన ఈ పని నీ జీవితాన్ని ఎంత దారుణంగా మారుస్తుందో నాకు తెలుసు.

"అవును సార్ గత ఇరవైనాల్గు గంటల నుండి యమయాతన అనుభవిస్తున్నాను సార్"

"అంతలో హఠాత్తుగా నిన్ను పిల్చారు ఆఫీసర్ గారు. అప్పుడు లోపలికి వెళ్ళి నీకోసం ఎవరో వచ్చారని, అర్జంట్‌పనిమీద నాకు చెప్పివెళ్ళావని చెప్పాను. ఆఫీసర్ నమ్మాడు. నువ్వంటే ఆయనకు మంచి అభిప్రాయం ఉంది. బాగా పనిచేసేవాడని నమ్మకం ఉంది. నాతో అప్పుడప్పుడు అంటూ ఉంటారు:

"ఎప్పటికైనా చలపతి ఒక ఆఫీసర్ అవుతాడు. చాల నమ్మకంగా పనిచేస్తాడు. పైకి రావలసినవాడు... అందుకనే అతనిని కొంచెం కఠినంగా చూస్తున్నాను."

చలపతి నయనాలు ఆనందాశ్రువులతో నిండాయి..

"మీ మేలు మర్చిపోలేనండి.... ఈ జీవితానికి ఈ అనుభవం చాలుసార్.. నా పాలపొంగుని ఆర్పి, నిప్పుల పాలుకాకుండా కాపాడారు.... మీకు చాలా ఋణపడి ఉన్నాను సార్—"

చలపతి నేత్రాలు కృతజ్ఞతతో మెరుస్తున్నాయ్—